నల్లగొండలో కేసీఆర్ లైవ్ షోను వీక్షిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రవీంద్రకుమార్, గాదరి కిశోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

కేసీఆర్ లైవ్ షోకు వీక్షణ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మంగళవారం రాత్రి ఓ ప్రైవేటు టీవీ చానెల్ లైవ్ షోలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నివాసంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, గాదరి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి వీక్షించారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

నల్లగొండలోని ఓ షోరూమ్‌లో లైవ్ షోను చూస్తున్న అభిమానులు

బస్టాండుల్లో అధిక ధరలకు వాటర్ బాటిళ్లు విక్రయిస్తే కేసులు

మిర్యాలగూడ : ప్రగతిరథ చక్ర పురస్కారాలను అందజేస్తున్న ఈడీ పురుషోత్తం

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 23 : ఆర్టీసీ బస్‌స్టేషన్లలో అధిక ధరలకు శీతల పానీయాలు, వాటర్‌బాటిళ్లు విక్రయిస్తే క్రిమినల్ కేసులు పెడతామని ఆర్టీసీ హైదరాబాద్ జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపోను తనిఖీ చేశారు. ఈ సందర్భగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రోజూ వందలాది మంది ప్రయాణికుల నుంచి బస్‌స్టేషన్లలో అధిక ధరలపై అమ్ముతున్నారన్న ఫిర్యాదులు వచ్చాయని సంస్థ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు బస్‌స్టేషన్లలోని స్టాల్స్‌ను తనిఖీ చేస్తున్నామని, ఎవరైనా ప్రయాణికులకు అధిక ధరలకు విక్రయిస్తూ ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవని అన్నారు. అనంతరం డిపోలో ఏర్పాటు చేసిన ప్రగతి రథ చక్రాల కార్యక్రమంలో పాల్గొని మార్చిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మిర్యాలగూడ డిపో ఆర్టీసీ ఉద్యోగులకు అవార్డులను అందజేశారు.కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండజిల్లా ఆర్ఎం ఎస్.శ్రీదేవి, డిప్యూటీ ఆర్ఎం మాధవి, డిపో మేనేజర్ పాల్, సీఐ భారతిబాయి, జయప్రకాశ్, యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

భూమి స్వభావానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలి

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, వ్యవసాయాధికారులు

త్రిపురారం, ఏప్రిల్ 23 : భూమి స్వభావాన్ని బట్టే పంటలను సాగు చేసుకోవాలని కంపసాగర్ కేవీకే కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ రావు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం స్వర్ణోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని కంపసాగర్ కేవీకేలో రైతులు, ఎరువుల దుకాణాల డీలర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంట పొలాల్లో మట్టిని పరిశీలించుకొని అందుకు అనువైన పంటను వేసుకోవాలని, పంటల్లో వివిధ రకాల పురుగులు రావడానికి గల కారణాలను, ఏ విధమైన ఎరువులు వాడాలనే అంశాలను రైతులకు వివరించారు. కేవీకే రైతులకు చేస్తున్న సేవలను, శిక్షణ కార్యక్రమాలను, వ్యవసాయ, అనుబంధరంగాల్లో చేస్తున్న కృషిని రైతులకు తెలిపారు.

కార్యక్రమంలో శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, పల్లవి, రాములమ్మ, ఏఓ స్వాతి, క్రాంతికుమార్, రైతులు పాల్గొన్నారు.

పత్రిక ప్రకటన

ఇందుమూలముగా నా యొక్క క్లయింట్ అయిన శ్రీ నాయిని శ్యాంప్రసాద్ తండ్రి : బోస్, వ : 52, నివాసం: ఇంటి నెం. 3-216/2/1, నయాసగర్, కోదాడ టౌన్ & మండలం, సూర్యపేట జిల్లా, తెలంగాణ. వారి సూచనల మేరకు సమస్త ప్రజానీకముకు తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింటుకు కోదాడ టౌన్ మరియు మండలం & సూర్యపేట జిల్లా, కోదాడ మున్సిపల్ పరిధిలో సర్వే నెం 160 లో ఇంటి నెం. 3-209/2/ a/2 గల దాని విస్తీర్ణము చ.గ 201-5 లు గల ఇల్లు ఆయన పేరుతో కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిస్ట్రీ కాబడిన విక్రయ దస్తావేజు నెం. 3760/2008 ద్వారా ఆయనకు సక్రమించియున్నది. నా యొక్క క్లయింటు తన పనుల నిమిత్తం తేదీ 22-04-2024 న సుమారు ఉదయం 11 గంటల సమయంలో నల్గొండకు వెళ్ళినారు. అక్కడ నాగార్జున కానీ ఏరియాలో ఆటోలో ప్రయాణించు సమయంలో పైన ఉదహరించిన ఆస్తికి సంబంధించిన (ఒరిజినల్ లింక్ దస్తావేజు) విక్రయ దస్తావేజు నెం. 2462/2002 పోగొట్టుకొనియున్నారు. అట్టి దస్తావేజును నా యొక్క క్లయింట్ అయిన శ్రీ నాయిని శ్యాంప్రసాద్ గారు ఏదేని బ్యాంకులు గాని, ఆర్థిక సంస్థలకు గాని, వ్యక్తులకు గాని, ఏ విధమైన తాకట్టు గాని, కుదవ పెట్టుట గాని చేసియుండలేదు. ఇట్టి దస్తావేజు ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సక్రమించియున్న పక్షంలో ఈ క్రింద తెలిపిన చిరునామాకు సంబంధిత ఆధార ప్రకులతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి (7) రోజులలో తెలుపుకొనగలరు. దారిమాల వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్లయింటును ఏవిధంగా కూడా బాధ్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజెయవలసిన చిరునామా.

సం/- షేక్ కరీముల్లా, అడ్వకేట్
సాయి అపార్ట్‌మెంట్ ఏదురుగా, భవాని నగర్, కోదాడ టౌన్, సూర్యపేట జిల్లా, సెల్ 97051 78603

'మనిషి మేధస్సును పెంచేవి పుస్తకాలు'

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 23: మనిషి మేధస్సును పెంచడానికి పుస్తకాలు దోహదపడుతాయని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం రాపోలు పరమేశ్ అన్నారు. మంగళవారం అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఎక్కువ మంది పుస్తకాలు చదవడం మానేస్తూ కేవలం వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సామాజిక మాధ్యమాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. పుస్తక పఠనాన్ని అందరూ అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుమ్మురుగోటి జ్యోతి, పావని, బాలకృష్ణ, విజయలక్ష్మి, లింగమ్మ, వీరయ్య, గౌస్ బాబా, లావణ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831-AI

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	తుంగతుర్తి : 9182777638

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే గెలుపు

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు,ఏప్రిల్ 23 : త్వరలో పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలువబోతున్నదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి గోపగాని వెంకట్‌నారాయణ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సత్యం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ మునుగోడు మండల ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో లేమని ఆధైర్యపడొద్దు కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే తెలంగాణ అభివృద్ధి కోసం గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తాడని అన్నారు. ప్రజలను మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందనన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందిందో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. రైతు బంధుకు రాంరాం చెబుతున్న ఈ కొత్త ప్రభుత్వం భవిష్యత్తులో రైతు సంక్షేమ పథకాలను తుంగలో తొక్కే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం నిలబడాలన్నా, మునపటి అభివృద్ధి సంక్షేమ పథకాలు కావాలన్నా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను తప్పకుండా గెలవాల్సిన ఆవసరం ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.

పదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి

ఉద్యమ నేత కేసీఆర్ కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ వచ్చిన నాలుగు నెలల్లోనే పాత రోజులు తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏ గ్రామానికి వెళ్లినా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి తప్పు చేశామన్నా భావన కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఎగ్గొట్టేందుకు సాకులు చెబుతున్నదన్నారు. ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని ప్రజలను మభ్యపెడుతున్నదన్నారు.

బీఆర్ఎస్ పాలనలో మండు వేసవిలోనూ చెరువులు మత్తడి పోశాయి కాంగ్రెస్ పాలనలో చుక్క నీరు లేక వెలవెల బోతున్నాయన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, లబ్ధిదారులకు లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్కరికీ అందించ లేదన్నారు.అధికారంలో వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ వాటిని తుంగలో తొక్కి రైతులను రాష్ట్ర ప్రజలను నిలువునా ముంచిందన్నారు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పగిళ్ల సతీశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీటీసీలు ఈద నిర్మలాశరత్‌బాబు, పోలగోనివిజయలక్ష్మీసైదులు గౌడ్, బాలరాజు గౌడ్, ఏరుకొండ శ్రీనివాస్, వనం లింగయ్య, జక్కలి లోకేశ్, పూల వెంకటేశ్, యడవల్లి సురేశ్, ఐతగోని విజయ్, వనం సురేశ్, పానగంటి నర్సింహ, బండారి వెంకన్న, కట్కూరి శ్రీను, కట్కూరి శంకర్, బొడ్డుయాదయ్య, వనం సైదులు, సాగర్‌రెడ్డి, ముప్ప వెంకట్ రెడ్డి, దొటి కర్ణాకర్, వరంగట్టి శంకర్, సాదు సాంబయ్య పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు

నిప్పుల కొలిమి

- మండుతున్న ఎండలు.. అల్లాడుతున్న ప్రజలు

కట్టంగూర్‌లో నిర్మానుష్యంగా 65వ జాతీయ రహదారి

కట్టంగూర్, ఏప్రిల్ 23 : వేసవి తీవ్రతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పగటి గరిష్ఠ ఉష్ణోగ్రత రోజు రోజుకు పెరిగిపోతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండలంలో మంగళవారం పగటి కనిష్ఠ ఉష్ణోగ్రత 27 డిగ్రీలు ఉండగా, గరిష్ఠ ఉష్ణోగ్రత 42 డిగ్రీలకు పెరిగింది. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. దాంతో ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఉపాధి హామీ కూలీలు ఉదయం 7 గంటలకు పనుల కెళ్లి మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటికి చేరుకుంటున్నారు.

ఇంట్లో సైతం ప్రజలు ఇబ్బందులకు లోనవుతున్నారు. ప్రజలు దూర ప్రాంత ప్రయాణాలు చేయాలంటే జంకుతున్నారు. ఏదేమైనా వేసవి కాలం గడిచేంత వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయొద్దు

విద్యార్థులు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తున్న హెచ్ఎం విజయకుమారి

మిర్యాలగూడ, ఏప్రిల్ 23 : విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయకుండా తరగతుల్లో పట్టు సాధించేలా దృష్టి సారించాలని స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎన్.విజయకుమారి కోరారు. మంగళవారం ఆమె విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, చంద్రకళ, అస్మతార, సువర్ణ, గోపారపు రాజు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదుగాలి

కొండమల్లేపల్లి, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదుగాలని హెచ్ఎం చెరుపల్లి శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల చివరి వర్కింగ్ డే పురస్కరించుకుని విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాలను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు సముద్రాల శ్రీనయ్య, కొర్ర లోక్యానాయక్, సూర్యనాయక్, నల్లా నర్సింహ, జగదీశ్, చంద్రయ్య, సంపత్‌కుమార్, సమ్రిన్ పాల్గొన్నారు

వైభవంగా రామలింగేశ్వరుడి కల్యాణం

రామలింగేశ్వర స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్ పల్లి, ఏప్రిల్ 23 : పౌర్ణమిని పురస్కరించుకొని మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకులు రామలింగేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఆలయ ఇన్‌చార్జి ఈఓ నవీన్ కల్పించారు.

ఘనంగా సీతారాముల కల్యాణం

మాండ్ర గ్రామ శివారులోని సీతారాముల కల్యాణ మహోత్సవం మంగళవారం ప్రధానార్చకుడు కారంపూడి నరసిం హాచార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ ఉండ్ర లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం హిందూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవత్‌గీత పుస్తకాలను, క్యాలెండర్లను అందజేశారు.

కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 23: బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం బుధవారం మిర్యాలగూడలో నిర్వహించే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని బస్టాండ్ వద్ద నుంచి రోడ్‌షో ర్యాలీగా బయల్దేరి రాజీవ్‌చౌక్ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. అక్కడే నిర్వహించిన సభలో మాజీ సీఎం కేసీఆర్ ప్రజలనుద్దేశించి మాట్లాడుతారని వివరించారు. ఈ రోడ్ షోకు నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల, పట్టణ, ఆయా విభాగాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వీర హనుమాన్ శోభాయాత్ర

నల్లగొండలో హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

రామగిరి/ మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 23 : వీర హనుమాన్ జయంతిని జిల్లాను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ఆలయాల్లో తెల్లవారు జాము నుంచి పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో కిక్కిరిశాయి. పలు ఆలయాల్లో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. నల్లగొండలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో వీరహనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ యాత్ర పాతబస్తీ హనుమాన్‌నగర్ ఆభయాంజనేయస్వామి ఆలయం నుంచి రాత్రి వీటీకాలనీలోని పంచాముఖ హనుమాన్ ఆలయం వరకు సాగింది. ముఖ్య వక్తగా విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర సంఘటన మంత్రి గుమ్మల సత్యంజీ, అతిథిగా సత్యజ్ఞాన ఆశ్రమ పీఠాధిపతి ప్రణవానందభారతీ స్వామి హాజరై మాట్లాడారు.

మిర్యాలగూడలో డీఈ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు.

మట్టి తరలింపునకు అనుమతి ఇవ్వాలని రైతుల ధర్నా

మిర్యాలగూడ, ఏప్రిల్ 23: చెరువు మట్టిని పంట పొలాలకు కేటాయించకుండా దళారులకు అనుమతులు అప్పగించారని నిరసిస్తూ దామరచర్ల మండలం దిలావర్‌పూర్ రైతులు మంగళవారం మిర్యాలగూడ నీటిపారుదలశాఖ డీఈ కార్యాలయం ఎదుట అధికారి కారును అడ్డగించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు చెరువు మట్టిని రైతుల పంట పొలాలకు కేటాయించకుండా అక్రమంగా దళారులకు అప్పగించడమేంటని ప్రశ్నించారు. గత మూడు నెలలుగా పట్టాదారు పాస్‌పుస్తకాలతో చెరువు మట్టి కోసం దరఖాస్తు రైతులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ కేటాయించకుండా దళారులకు అనుమతి ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు కుమ్మక్కై అక్రమంగా చెరువులోని మట్టి దందాకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

ఈ విషయంపై ఉన్నతాధికారులు తగు విచారణ చేపట్టి రైతుల పంట పొలాలకు చెరువు మట్టిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పైపులైన్ పగిలినా పట్టింపేది..

- వృథాగా పోతున్న తాగు నీరు
- పట్టించుకోని అధికారులు

దామరచర్లలో రోడ్డుపై తవ్విన గుంతలో నీరు నిండి ప్రవహిస్తున్న తాగునీరు

తాగునీటి నల్లా నుంచి వృథాగా పోతున్న నీరు

దామరచర్ల, ఏప్రిల్ 23: ఒక పక్క తాగు నీరు లేక ప్రజలు అవస్థలు పడుతుంటే మరో పక్క నీరు వృథా అవుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. మండల కేంద్రంలో కనకదుర్గ కాలనీలో పైపులైన్ మరమ్మతుల కోసం రోడ్డు తవ్వి రోజులు గడుస్తున్నా వాటిని మరమ్మతు చేయకుండా వదిలేయడంతో నీరు గుంతలో నిండి రోడ్డుపైకి ప్రవహిస్తున్నది. దీనితో పాటుగా వీధుల్లో ఇచ్చిన నల్లాలకు ట్యాప్‌లు బిగించక పోవడంతో నిరంతరం నీరు వృథాగా పోతున్నది. ఓ పక్క ట్యాంకర్లతో నీరు అందిస్తుండగా ఇలా నీరు వృథాగా పోతున్నప్పటికీ పట్టించుకోక పోవడం శోచనీయం.

నకిరేకల్ జడ్పీహెచ్ఎస్‌కు బీరువా అందజేత

నకిరేకల్ జడ్పీహెచ్ఎస్ కు బీరువా, ర్యాక్‌లను బహూకరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్, ఏప్రిల్ 23: లయన్స్ క్లబ్ నకిరేకల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు మంగళవారం రూ.10 వేల విలువగల బీరువా, ర్యాక్‌ను బహూకరించినట్లు క్లబ్ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ తెలిపారు. పాఠశాల హెచ్ఎం అరుణకుమారి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని కొనియాడారు.

కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అండం వెంకటేశ్వర్లు, కోశాధికారి వరాకాంతం నారాయణరెడ్డి, ఉపాధ్యాయురాలు జి. సరిత పాల్గొన్నారు.

ఇటుక బట్టీల కాలుష్యాన్ని నియంత్రించాలని వినతి

మిర్యాలగూడ రూరల్, ఏప్రిల్ 23: ఇటుక బట్టీల నుంచి వచ్చే కాలుష్యాన్ని నియంత్రించాలని కోరుతూ కాలనీ వాసులు ఆర్టీఓ శ్రీనివాసరావు, తాసీల్దార్ హరిబాబుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. తుంగపహాడ్, శ్రీనివాసనగర్ గ్రామాల శివారుల్లో ఏర్పాటు చేసుకున్న కాలనీలో సుమారు మూడు వందల ఇండ్లు ఉన్నాయి. వాటికి సమీపంలో భారీగా ఇటుక బట్టీలు ఏర్పాటు చేయడంతో బట్టీల నుంచి వెలువడే పొగ, దుమ్ము రావడంతో కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా సమీపంలో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లు , కాలనీకి సరైనా రోడ్డు లేక అవస్థలు పడుతున్నామని, రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, యశ్వంత్, ఇమ్రాన్, రాశి ఉన్నారు.

తేనే టీగల పెంపకంపై ఉచిత శిక్షణ

త్రిపురారం, ఏప్రిల్ 23 : తేనేటీగల పెంపకంపై రైతులకు, నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు మండలంలోని కంపసాగర్ కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్‌రావు మంగళవారం తెలిపారు. హైదరాబాద్ రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శిక్షణ ఇవ్వడంతో పాటు మే 10 వరకు పూర్తవుతున్న ఈ కోర్సుకు సంబంధించి ఉచిత వసతి, భోజన వసతితోపాటు సర్టిఫికెట్ కూడ అందజేస్తారని పేర్కొన్నారు. వివరాలకు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీలత 7416406040, డాక్టర్ చంద్రశేఖర్ 6301117139 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు

పాఠశాలల పరిశీలన

చిట్యాల పాఠశాలలో వివరాలు తెలుసుకుంటున్న ప్రత్యేక అదికారి శ్రవణ్ కుమార్

చిట్యాల, ఏప్రిల్ 23 : మండలంలోని గుండ్రాంపల్లి, చిన్నకాపర్తి, చిట్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పరిశీలించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో చర్చించి తాగునీటి పరిస్థితి, కరెంటు కనెక్షన్లు, బాలుర, బాలికల మరుగుదొడ్ల పరిస్థితులను తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు చేసిన పనుల వివరాలను తెలుసుకున్నారు. పంచాయతీ రాజ్ ఏఈతో ఫోన్‌లో మాట్లాడి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కోరారు. ఆయన వెంట ఏఓ గిరిబాబు ఉన్నారు.

రేపటి నుంచి చెస్ శిక్షణ శిబిరం ప్రారంభం

నకిరేకల్, ఏప్రిల్ 23 : విజయ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి మే 25 వరకు చెస్ శిక్షణ కోసంశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు ఎడ్ల విజయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని శాస్త్ర స్కూల్ మొదటి బ్యాచ్ వారికి ఉదయం 9.15 నుంచి 10.15 వరకు , రెండో బ్యాచ్ సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ 9063422232ను సంప్రదించాలని కోరారు.